ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.01.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో మూడు రోజుల చింతన్ శివిర్‌ను కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి ఈరోజు ప్రారంభిస్తారు.

**2.** గత ఏడాది ఆగస్టులో ఆర్.జి. కర్ వైద్య కళాశాల కు చెందిన జూనియర్ మహిళా వైద్యురాలిపై జరిగిన హత్య , హత్యాచారం కేసులో కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టు ఈనెల 18న తన తీర్పును వెలువరిస్తుంది.

**3.** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 13 మంది మావోయిస్టులు సీనియర్ పోలీసులు, CRPF అధికారుల ఎదుట లొంగిపోయారు.

**4.** ఆకాశవాణి కుంభవాణి ఛానెల్ ను ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించారు.

## WCD-CHINTAN SHIVIR

రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మూడు రోజుల చింతన్ శివిర్‌ను నిర్వహిస్తుంది. కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న స్త్రీలు , పిల్లల సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి ఈ శివిర్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులతో బహిరంగ చర్చలను నిర్వహిస్తుంది. మిషన్ వాత్సల్య , మిషన్ శక్తి , మిషన్ సక్షం అంగన్‌వాడీ , పోషణ్ 2.0తో సహా మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యక్రమాలపై దృష్టి సారి స్తుంది. క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం, దేశంలో మహిళల సంక్షేమం , పిల్లల అభివృద్ధి కి ఒక మార్గాన్ని రూపొందించడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశ్యం . మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ , రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ , రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి దియా కుమారి , రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

NSD

## PREZ- PRAVASI BHARATIYA SAMMAN

ఒడిశా రాజధాని, భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ ముగింపు సదస్సుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజర వుతారు. వివిధ రంగాలలో సేవలందించి ప్రవాస భారతీయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రవాసీ భారతీయ సమ్మాన్‌ను ప్రదానం చేస్తారు . దాదాపు 75

దేశాల నుంచి తరలివచ్చిన ప్రవాస భారతీయులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. 3 రోజుల పాటు జరిగిన సదస్సు ఈరోజు చివరి రోజు . కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం సంయుక్తంగా ఈ సదస్సు ను నిర్వహిస్తుంది..

**NSD**

**R G KAR – VERDICT**

గత ఏడాది ఆగస్టులో ఆర్.జి. కర్ వైద్య కళాశాల కు చెందిన జూనియర్ మహిళా వైద్యురాలిపై జరిగిన హత్య, హత్యాచారం కేసులో కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టు ఈనెల 18న తన తీర్పును వెలువరిస్తుంది. విచారణ ప్రారంభమైన 68 రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడు తుంది. గత ఏడాది ఆగస్టు 9న ఉదయం ఆర్.జి. కర్ ప్రాంగణంలోని సెమినార్ హాల్ నుండి వైద్యు రాలి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కోల్‌కతా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు ను నిర్వహించింది , సామాజిక కార్యకర్త సంజయ్ రాయ్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ అరెస్టు చేశారు. ఆ తరువాత దర్యాప్తును చేపట్టిన కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ కూడా తమ ఛార్జ్ షీట్‌లో – అత్యాచారం , హత్య నేరంలో సంజయ్ రాయ్‌ను ఏకైక ప్రధాన నిందితుడుగా నిర్ధారించింది. దర్యాప్తు జరుగుతుండగా, సాక్ష్యాలను తారుమారు చేశారనే ఆరోపణలపై అప్పటి ఆర్.జి. కర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ఇటీవల ప్రత్యేక కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

**NSD**

## DELHI ASSEMBLY – NOTIFICATION

ఢిల్లీ శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అభ్యర్థులు ఈనెల 17వ తేది వరకు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. 20 తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరించుకోవచ్చు. 70 మంది సభ్యుల అసెంబ్లీకి వచ్చే నెల 5న పోలింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 8న తేదిన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఢిల్లీలో ఒక కోటి 55 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. ఇందులో 83 లక్షలకు పైగా పురుష ఓటర్లు, 71 లక్షలకు పైగా మహిళా ఓటర్లు ఉన్నారు. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే దేశ రాజధానిలోని అన్ని అసెంబ్లీ స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించగా, బీజేపీ ఇప్పటి వరకు 29 మంది అభ్యర్థులను , కాంగ్రెస్ 48 మంది అభ్యర్థులను ప్రకటించింది.

**NSD**

## NCC- IDEA AND INNOVATION

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ NCC ఆలోచనలు, ఆవిష్కరణల పోటీలను న్యూఢిల్లీలో - NCC డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్పాల్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుర్బీర్ పా ల్ సింగ్ మాట్లాడుతూ ... యువ క్యాడెట్‌లు తమ ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. విషయ నిపుణులు వివిధ శిబిరాల్లో ని క్యాడెట్‌లకు వీటి గురించి వివరించారని, అలాగే NCC సిలబస్‌లో కూడా చేర్చారని సింగ్ తెలిపారు. ఆకాశవాణితో గుర్బీర్ పాల్ సింగ్ ప్రత్యేకంగా మాట్లాడుతూ ... పోటీలో 50 మంది క్యాడెట్‌లు తమ ఆవిష్కరణలు, ఆలోచనలు ప్రదర్శించారని తెలిపారు.

NSD

## CHHATTISGARH-MAOISTS

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 13 మంది మావోయిస్టులు సీనియర్ పోలీసులు, CRPF అధికారుల ఎదుట లొంగిపోయారు. ఈ మావోయిస్టులపై మొత్తం 13 లక్షల రూపాయల రివార్డు ఉంది. వీరిలో ఇద్దరు మావోయిస్టులపై ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు , మరో ముగ్గురు మావోయిస్టులపై లక్ష రూపాయల చొప్పున రివార్డు ఉంది. వీరు వివిధ సంఘటనలలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం కింద లొంగిపోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున నగదును అందించినట్లు పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

NSD

## CHHATTISGARH-MAOISTS

కాగా, చత్తీస్ ఘడ్ సుఖమ జిల్లాలో నిన్న భద్రతా దళాలకు , మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. సుఖమా , బీజాపూర్ జిల్లాల సరిహద్దుల వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టగా ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మరణించారు.

NSD

## MORN. KUMBHVANI LAUNCH

ఆకాశవాణి కుంభవాణి ఛానెల్ ను ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిం చారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్. ఎల్. మురుగన్ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంభ మంగళ్ సంగీతాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆకాశవాణి, కుంభవాణి ఛానెల్ రేపటి నుండి ఫిబ్రవరి 26 వరకు ప్రతి రోజు ఉదయం 5 గంటల 55 నిమిషాల నుండి రాత్రి 10 గంటల 5 నిమిషాల వరకు మహా కుంభ మేళాపై వివిధ కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. అమృత్ స్నాన్ పై ప్రత్యక్ష వ్యాఖ్యానం కూడా ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమాలను 103.5 మెగా హెర్జ్స్ ఫ్రీక్వెన్సీ, NewsonAir యాప్, వేవ్స్ OTTలో వినవచ్చు.

ఈ కార్యక్రమంలో ప్రసార భారతి చైర్మన్ డాక్టర్ నవనీత్ కుమార్ సెహగల్ , ముఖ్య కార్య నిర్వహణాధికారి సిఈవో గౌరవ్ ద్వివేది , ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ప్రజ్ఞా పలివాల్ గౌర్ , దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ కాంచన్ ప్రసాద్ , ఆకాశవాణి , దూరదర్శన్ సీనియర్ అధికారులు , పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ ... ప్రసార భారతి చైర్మన్**

మహాకుంభ్ 2025 కొరకు విస్తృత సమాచార సేకణను ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**NSD**
**ASSAM-DIMA HASAO MINE**

అస్సాంలోని డిమా హసావో జిల్లాలోని ఉమ్రాంగ్సో లోగల బొగ్గు గనిలో చిక్కుకున్న గని కార్మికులను రక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర సంస్థలు ఈరోజు ఐదవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగి స్తున్నాయి. సోమవారం తెల్లవారుజామున ,

ఉమ్రాంగ్సోలోని 3-కిలో బొగ్గు గనిలో అకస్మాత్తుగా నీరు ఉప్పొంగడంతో గని లో కార్మికులు లోపల చిక్కుకున్నారు. బుధవారం రోజు ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికితీయగా, మరో ఎనిమిది మంది కార్మికుల జాడ తెలియడం లేదు. నాగ్‌పూర్ లోని వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్‌కు చెందిన నిపుణుల రెస్క్యూ బృందం - ఉమ్రాంగ్సోలోని ప్రమాద స్థలానికి నిమిషానికి 500 గ్యాలన్ల నీటిని బయటకు పంపగల భారీ సబ్‌మెర్సిబుల్ పంపుతో చేరుకుంది . నావికాదళం, సైన్యం, NDRF, SDRF, ONGC, జిల్లా పరిపాలన సిబ్బంది సంయుక్తంగా సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. పంపుల ద్వారా గని నుండి నీటిని బయటకు తోడుతున్నప్పటికీ నీటి మట్టం తగ్గడం లేద ని సహాయ రక్షణా కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న ఒక సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు.

**NSD**

**P. JAYACHANDRAN - PASSES AWAY**

సీనియర్ నేపథ్య గాడకుడు పి. జయచంద్రన్ గత రాత్రి త్రిశూర్ లోని ఒక ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. ఆరు దశాబ్దాల సినీ రంగ జీవితంలో మలయాళం, తమిళ్, తెలుగు, హిందీ, కన్నడ తో సహా వివిధ భాషల్లో 16 వేలకు పైగా పాటలు పాడారు. జయచంద్రన్ ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. అలాగే కేరళ ప్రభుత్వం నుంచి పలు అవార్డులు అందుకున్నారు, తమిళనాడు ప్రభుత్వం అందించే మలైమమణి అవార్డును, డేనియల్ అవార్డును కూడా అందుకున్నారు. జయచంద్రన్ మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర

సంతాపం వ్యక్తం చేశారు. జయచంద్రన్ వివిధ భాషల్లో పాడిన పాటలతో శ్రోతల హృదయాలల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

## DAY IMD WEATHER-FOG

ఢిల్లీ, పరిసర ప్రాంతాలలో దట్టమైన పొగమంచు పరిస్థితుల కారణంగా ప్రయాగ్‌రాజ్ ఎక్స్ ప్రెస్, సంపూర్ణ క్రాంతి ఎక్స్ ప్రెస్, శ్రమశక్తి ఎక్స్ ప్రెస్‌లతో సహా ఢిల్లీకి వెళ్లే దాదాపు 26 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచి కారణంగా 100 కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

**NSD**

**VISHNU :: AARTI MP-I 10.01.2025**

**WCD-CHINTAN SHIVIR**

Minister for Women and Child Development Annapurna Devi will inaugurate a three-day Chintan Shivir at Udaipur in Rajasthan today. The Shivir will facilitate open discussions with State and Union Territories representatives to address various issues related overall development as well as welfare of women and children across the nation. This event will provide a platform to address challenges, share ideas, and engage in collaborative problem-solving to ensure that ongoing programs meet the needs of targeted population. It will feature a series of insightful sessions focusing on the Ministry's key initiatives, including Mission Vatsalya, Mission Shakti, and Mission Saksham Anganwadi and Poshan 2.0. These sessions aim to address critical issues and chart a way forward for strengthening the welfare of women and development of children in India. The Minister of State for Women and Child Development (MoWCD) Savitri Thakur, Chief Minister of Rajasthan Bhajan Lal Sharma, Deputy Chief Minister of Rajasthan Diya Kumari and Ministers from WCD Departments of States and UTs will also be present during the event.

## <><><> CB/PALLAVI/0442 HRS

**PRAVASI BHARATIYA DIVAS**

President Droupadi Murmu will attend the 18th Pravasi Bharatiya Divas Convention this morning being held at the Janata Maidan in Bhubaneswar. President Murmu will also confer the Pravasi Bharatiya Samman to distinguished members of the Indian diaspora for their excellence in different fields. The Samman is the highest honour conferred on a Non-Resident Indian, Person of Indian Origin or an organisation or institution established and run by Non-Resident Indians or Persons of Indian Origin, who have made significant contribution within India or abroad for social and humanitarian work.

**KUMBHVANI**

The Kumbhvani channel of Akashvani dedicated to Mahakumbh 2025 was launched in Prayagraj, Uttar Pradesh today. Chief Minister of Uttar Pradesh Yogi Adityanath launched the channel. Speaking on the occasion, the Chief Minister said, Mahakumbh is beyond caste, creed and discrimination and spreads the message of unity. Minister of State for Information and Broadcasting Dr. L Murugan joined the programme virtually. During the programme, Kumbh Mangal Dhun was also launched by the Chief Minister of Uttar Pradesh. Kumbhvani channel of Akashvani will broadcast several programs based on every activity of Maha Kumbh from tomorrow till 26th February from 5.55 am to 10.05 pm. Live commentary of Amrit Snan will be broadcast through Kumbhvani channel. The programme can be heard on 103.5 MHz frequency, NewsonAir App and Waves OTT.

Prasar Bharati Chairman Dr. Navneet Kumar Sehgal, Chief Executive Officer Gaurav Dwivedi, Director General Akashvani Dr. Pragya Paliwal Gaur, Director General Doordarshan Kanchan Prasad and senior officials of Akashvani and Doordarshan were present in this ceremony along with many dignitaries. Speaking on the occasion, Prasar Bharati Chairman Navneet Kumar Sehgal said that extensive arrangements are being made for wider coverage of Mahakumbh 2025.

**[S/B - NAVNEET SEHGAL]**

## VISHNU MP-I 10.01.2025

## R G KAR - VERDICT

A special court in Kolkata will pronounce its verdict on January 18 in the tragic rape and murder case of a junior woman doctor from R.G. Kar Medical College and Hospital, in August last year. The verdict will be pronounced 68 days after the trial began on November 11 last year. The body of the doctor was recovered from the seminar hall within R.G Kar premises on the morning of August 9 last year. The initial investigation into the matter was carried out by a special investigation team of Kolkata Police, who arrested civic volunteer Sanjay Roy as the prime accused. The Central Bureau of Investigation, CBI, which later took over the investigation, too - in its one and only charge sheet - also identified Sanjay

Roy as the "sole prime accused" in the crime of rape and murder. During the course of investigations, CBI also arrested then principal of R.G. Kar Medical College, Sandip Ghosh on charges of tampering with the evidence. However, he was granted default bail by the special court recently.

**<><><> SANYUKTA/IANS/0730 HRS**

**HR DP-I 10.01.2025**

**DAY. DELHI ASSEMBLY - NOTIFICATION**

The notification for the Delhi Assembly elections has been issued. With the issuance of notification, the process of nomination has begun for the 70 seats in the National Capital and the candidates can file their nominations till 17th of this month. Our Correspondent reports that the last date of withdrawal of nomination is the 20th of this month. All arrangements are in place to facilitate candidates filing their nomination papers. The polling for the 70-member Assembly will be held on 5th of next month and the counting of votes will take place on 8th of February. There are over one crore 55 lakh voters in Delhi comprising over 83 lakh male voters and over 71 lakh women voters. The ruling Aam Aadmi Party has already announced its candidates for all the assembly seats in the national capital while BJP has so far announced 29 candidates and Congress 48 candidates. The assembly election is likely to witness a triangular contest between Aam Aadmi Party, BJP, and Congress. In the 2020 Assembly elections, AAP grabbed 62 seats, BJP won eight seats and Congress failed to open its account.

**<><>BHUPENDRA/1111**

**GAURAV::KAVITA EP-I 09.01.2025**

**P. JAYACHANDRAN - PASSES AWAY**

Veteran playback singer P. Jayachandran passed away at a hospital in Thrissur tonight. He was 80. In an illustrious career spanning over six decades, Jayachandran sang more than 16,000 songs in various languages, including Malayalam, Tamil, Telugu, Hindi, and Kannada, captivating audiences throughout the country. His soulful renditions, capturing various emotional hues, made him one of the most celebrated voices in South Indian cinema, especially that of the Malayalam film industry. Jayachandran won several awards, including the National Film Award for Best Playback Singer, Kerala State Film Awards, Kalaimamani Award of the Government of Tamil Nadu, and the J C Daniel Award, among others.

**<>RAJ MOHAN/KOCHI/MAIL/2048 HRS**

**HR DP-I 10-01-2025**
**PM-JAYACHANDRAN**

Prime Minister Narendra Modi today expressed deep grief over the demise of eminent playback singer P. Jayachandran. In a social media post, Mr. Modi said that the soulful renditions of Mr. Jayachandran across various languages will continue to touch hearts for generations to come. He added that the legendary voice of the singer conveyed a wide range of emotions.

**<><><>PRIYA/1036HRS**

**HR::SUSHMA DP-I 10.01.2025**
**ASSAM-DIMA HASAO MINE**

In Assam, rescue operations by multiple Central and State agencies continued for the fifth day to locate trapped miners inside an illegal rat-hole coal mine at Umrangso in Dima Hasao district. On Monday early morning, the coal miners were trapped inside the 3-Kilo Coal Quarry in Umrangso, after a sudden gush of water flooded the site. Body of a miner was retrieved on Wednesday and Eight miners are still missing.

An expert rescue team of Western Coalfields Limited from Nagpur headquarters arrived at the accident site in the Umrangso with a massive submersible pump that can pump out 500 gallons of water per minute to join the united efforts of Navy, Army, NDRF, SDRF, ONGC and district administration to trace and rescue the miners trapped inside.

According to a senior government official, who is overseeing the rescue operation, the water levels are not receding despite multiple pumps pulling out water from the mine and suspecting the mine seems connected below with some water source.

Meanwhile, the Opposition parties slammed the State government over the mining tragedy and demanded a judicial probe for strict action against the culprits. Police have already arrested one individual, Punish Nunisa, in connection with the case.

The National Green Tribunal had banned rat-hole mining in 2014. However, coal is still extracted by this dangerous method in the Northeast.

**Aminul Haque Jwadder/GUWAHATI/MAIL/1136 HRS**

**HR::SUSHMA DP-I 10.01.2025**

**CHHATTISGARH-MAOISTS**

In Chhattisgarh, 13 Maoists have surrendered in Bijapur district. These Maoists surrendered before the senior officers of police and CRPF. A total reward of Rs 13 lakh was declared on these Maoists. Of these, a reward of Rs 5 lakh each was declared on two Maoists and Rs 1 lakh each on three other Maoists. These Maoists are accused of being involved in various incidents. The Superintendent of Police said that the surrendered Maoists have been provided an amount of Rs 25,000 each under the rehabilitation policy of the Chhattisgarh government.

**VIKALP SHUKLA/RAIPUR/MAIL/1152 HRS**

**HIMANI RANA DP-I 10.01.2025**

**DAY IMD WEATHER-FOG**

Around 26 Delhi-bound trains including Prayagraj Express, Sampoorna Kranti Express and Shramshakti Express, have been delayed due to dense fog conditions in Delhi and adjoining areas. More than 100 flights have also been delayed at the Indira Gandhi International airport today morning because of low visibility. The India Meteorological Department has issued an orange alert due to cold wave and dense fog conditions. The IMD has forecast dense fog condition during night and early morning hours in parts of Punjab, Haryana, Chandigarh, and Uttar Pradesh today. Similar conditions are likely to prevail over Bihar, Jharkhand, Himachal Pradesh, Odisha, and the north eastern states for the next two days. The Met department has also said that cold wave conditions are expected over Jammu-Kashmir, Ladakh, and Himachal Pradesh today.

**<><>ADARSH/1132**